# రహదారి సమస్య తీరేనా?




బెల్లంపల్లి చౌరస్తాలో ప్రైవేటు స్థలమంటూ ఏర్పాటు చేసిన బోర్డు

- రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ప్రైవేటు స్థలం కావడంతో అడ్డంకులు
- దశాబ్దాలుగా కొనసాగుతున్న చర్చలు
- పరిహారం చెల్లించాల్సి వస్తుందని వెనుకంజ

> దశాబ్దాల రహదారి సమస్యకు పరిష్కారం చూపడంలో మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రైవేటు స్థలం అయినందున రోడ్డు ఏర్పాటుకు అడ్డంకులు కలుగుతున్నాయి. దీంతో పట్టణ ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు.

మంచిర్యాల, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో రహదారి సమస్య పుర ప్రజలను తీవ్ర ఇబ్బంది లకు గురి చేస్తోంది. పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతుండగా బెల్లంపల్లి చౌరస్తాలో మాత్రం రోడ్డు నిర్మాణానికి తీవ్ర అడ్డంకులు ఏర్పడుతున్నాయి. బెల్లంపల్లి చౌరస్తా నుంచి పడమర వైపున ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం వరకు ఇస్లాంపురలో సరియైన రహదారి లేదు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన స్థలం చౌరస్తాలో అందుబాటులో ఉన్నప్పటికీ అది ప్రైవేటు భూమి కావడంతో పనులు చేపట్టడంలో యంత్రాంగానికి బ్రేకులు పడుతున్నాయి. స్థలానికి సంబంధించి కోర్టులో కేసు నడుస్తుండడంతో పరిష్కారం దిశగా ఆలోచనలు చేసేందుకు ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు చొరవ తీసుకోవడం లేదు. ఇరుకైన రోడ్డు కావడం..వన్ వే ఏర్పాటు చేయడంతో ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు.

**రోడ్డు విస్తరణకు..**

బెల్లంపల్లి చౌరస్తాలో ఇస్లాంపుర వైపు ఉన్న రోడ్డును విస్తరించాలంటే స్థల సేకరణ తప్పనిసరి. ప్రైవేటు భూమి కావడంతో నష్టపరిహారం చెల్లించాలని యజమాని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై అనేక సార్లు మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో చర్చ జరిగినప్పటికీ కేవలం నష్టపరిహారం చెల్లించాల్సి వస్తుందనే ఉద్దేశ్యంతో పాలక వర్గాలుగానీ, అధికారులుగానీ చొరవ చూపడం లేదనే అభిప్రాయాలు ఉన్నాయి. దీంతో సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. దీంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడాల్సిన పరిస్థి తులు నెలకొన్నాయి. ప్రజాధనం ప్రజల కోసం ఖర్చు చేయడంలోనూ తాత్సారం చేయడంతో అప్పట్లో తేలికగా పరిష్కారం అయ్యే సమస్య ప్రస్తుతం జఠిలంగా తయారైంది.

మంచిర్యాల పట్టణం జిల్లా కేంద్రంగా ఏర్పడ్డ తరువాత దినదినాభివృద్ధి చెందుతోంది. పట్టణంలో జన సంచారం కూడా విపరీతంగా పెరిగింది. ప్రధాన రహదారులు ఎప్పుడు రద్దీగా ఉంటున్నాయి. పట్టణంలోనే బెల్లంపల్లి చౌరస్తా అత్యంత ముఖ్యమైన కూడలి. ఈ కూడలి ద్వారా నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో ప్రస్తుత పరిస్థితుల్లో రోడ్డు విస్తరణ అనివార్యం అయింది. అంతేగాకుండా ఇస్లాంపుర ప్రస్తుతం మెడికల్ హబ్‌గా మారింది. ఆ ప్రాంతంలో పదుల సంఖ్యలో వివిధ ప్రత్యేకతలుగల ఆస్పత్రులు ఏర్పాటయ్యాయి. నిత్యం వందల సంఖ్యలో రోగులు, వారి కుటుంబీకులు బెల్లంపల్లి చౌరస్తా మీదుగానే ఆస్పత్రులకు వెళ్తుంటారు. అలాగే రాళ్లపేటలోని రోడ్డు నెంబరు 1 నుంచి మొదలుకొని 5 వరకు నివాసం ఉంటున్న ప్రజలు కూరగాయల మార్కెట్, వివిధ షాపింగ్‌ల నిమిత్తం బెల్లంపల్లి చౌరస్తా మీదుగానే రాకపోకలు సాగిస్తుంటారు. అయితే రోడ్డు సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో వారంతా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

**కోర్టును ఆశ్రయించిన యజమాని..**

బెల్లంపల్లి చౌరస్తాలో నెలకొన్న సమస్యను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. స్థలం యజమాని 1970లో సదరు స్థలాన్ని కొనుగోలు చేశాడు. అనంతరం 1973లో మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ రూపొందించింది. మాస్టర్ ప్లాన్‌కు ముందే స్థలం కొనుగోలు చేసినందున న్యాయబద్ధంగా యజమాని కోర్టును ఆశ్రయించారు. కోర్టు కూడా యజమానికి నష్టపరిహారం చెల్లించి స్థలం సేకరించాలని మున్సిపాలిటీకి సూచించింది. దీంతో సమస్యను పరిష్కరించేందుకు చొరవ తీసుకోవలసిన అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టీ పట్టనట్లు వ్యవహించడం జాప్యానికి కారణమైంది. కాగా రెండున్నర సంవత్సరాల క్రితం ఇక్కడ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన బాలకృష్ణ సమస్యను పరిష్కరించేందుకు కొంతమేర ప్రయత్నించారు.

భూ యజమానితో మాట్లాడటం ద్వారా నష్టపరిహారం తీసుకొనేలా ఒప్పించగలిగారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ విలువ (ప్రభుత్వం నిర్ణయించిన ధర) ప్రకారం నష్టపరిహారం చెల్లించనున్నారు. దీనికి సంబంధించిన ఫైలు జిల్లా కలెక్టర్ ఆమోదం కోసం కూడా పెట్టారు. అయితే ఖరీదైన స్థలం కావడం, రూ. 6 కోట్ల మేర చెల్లించాల్సి వస్తుందనే ఉద్దేశ్యంతో కౌన్సిల్ అభ్యంతరం తెలపడంతో ఆ ప్రక్రియ అక్కడితో నిలిచిపోయింది. అయితే సమస్యను పరిష్కరించడంలో జాప్యం కారణంగా అది ప్రైవేటు భూమి అని, ఆక్రమించడం చట్ట విరుద్ధమని యజమాని రోడ్డు మధ్యలో అడ్డంగా బోర్డు ఏర్పాటు చేశారు.

బోర్డు ఏర్పాటు చేసి రెండేళ్లు కావస్తున్నా మున్సిపాలిటీ నుంచి స్పందన లేకపోవడం, ప్రజలు తన భూమిని రోడ్డుగా భావి స్తుండడంతో యజమాని తిరిగి ఆ మధ్య రాత్రి రోడ్డుకు అడ్డంగా సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేశాడు. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కాలక్రమంలో తాత్కాలికంగా స్తంభాలు తొలగించినప్పటికీ శాశ్వత పరిష్కారం కోసం మున్సిపల్ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 31: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిబ్రవరి 6 నుంచి నిర్వహించనున్న సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీవో శేషాద్రి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మీ సేవలో స్లాట్‌బుక్ చేసుకుని నిర్ణిత తేదీలో సదరం శిబిరంలో సంప్రదించాలని సూచించారు. ఫిబ్రవరి 2న ఉదయం 10 గంటలకు స్లాట్ ఓపెన్ చేయనున్నామని తెలిపారు. 6,9 తేదీల్లో మూగ, చెవుడు, 8,9 తేదీల్లో శారీరక దివ్యాంగులు, ఆర్థో, 14,23 తేదీల్లో కంటి చూపు, 27,29 తేదీల్లో మానసిక దివ్యాంగులకు పరీక్షలు నిర్వహించనున్నామని తెలిపారు.

## రేపు నిర్మల్‌లో ప్రత్యేక సమావేశం

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 31: ఫొటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్మల్‌లో ప్రత్యేక సమావేశం జాబితా పరిశీలకులు ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి భారతి లక్‌పతి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని బుధవారం కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల, కుమరంభీం ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలా బాద్ జిల్లాలకు చెందిన అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు.

## వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలి

ఏసీసీ, జనవరి 31: మంచిర్యాల మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు బ్యాంకు నుంచి వ్యక్తిగత రుణాలు మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలని కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మారుతి ప్రసాద్‌కు వినతి పత్రం అందించారు. అనంతరం అధ్యక్షుడు గోగర్ల ఆశయ్యతో కలిసి హరికృష్ణ మాట్లాడుతూ మంచిర్యాల మున్సిపాలిటీలో 351 మంది కార్మికులు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారని చెప్పారు. వారికి ప్రతి నెలా స్టేట్ బ్యాంకు నుంచి వేతనాలు చెల్లిస్తున్నారన్నారు. బ్యాంకుకు పర్సనల్ లోన్ కోసం వెళితే సిబ్బంది సహకరించడం లేదని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ శ్రద్ధ వహించి రుణాలు మంజూరయ్యేలా పర్యవేక్షించాలని కోరారు. అనారోగ్యంతో చనిపోయిన కార్మికుల స్థానంలో కుటుంబీకులకు అవకాశం కల్పించాలని, ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు.

## బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

- శాలివాహన పవర్ ప్లాంట్ ఎదుట కార్మికుల దీక్ష

ఏసీసీ, జనవరి 31: మంచిర్యాల పట్టణంలోని శాలివాహన పవర్ ప్లాంట్ కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్‌ను యాజమాన్యం వెంటనే చెల్లించాలని పవర్ ప్లాంట్ కార్మికులు డిమాండ్ చేశారు. పవర్ ప్లాంటు ఎదుట బుధవారం భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా బీఎంఎస్ సింగరేణి కోల్‌మైన్స్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, జిల్లా కార్యదర్శి మద్దూరి రాజుయాదవ్‌లు మాట్లాడుతూ పవర్ ప్లాంట్ యాజమాని శాలివాహన గ్రూపు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అధినేత మల్క కొమురయ్య కార్మిక చట్టాలను ఉల్లంఘించి గత 14 నెలలుగా కార్మికులకు ఆర్థికంగా ఎంతో నష్టం చేస్తున్నారన్నారు. యాజమాన్యం కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ చెల్లించని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు. శాలి వాహన ప్లాంట్ కార్మిక సంఘం అధ్యక్షుడు కుంటాల శంకర్ మాట్లాడుతూ ప్లాంటు మూసివేసి 14 నెలలు గడుస్తున్నా కార్మికులకు క్లోజింగ్ బెనిఫిట్స్ ఇవ్వకుండా యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తుందని వాపోయారు. గత్యంతర లేక రిలే దీక్షలు చేపట్టామన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే హైద్రాబాద్‌లోని ఎండీ నివాసానికి వెళ్లి నిరసన చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఎడ్ల శ్రీనివాస్, సత్యనారాయణ, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



దీక్ష చేస్తున్న శాలివాహన ప్లాంట్ కార్మికులు

## స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు చర్యలు



ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 31: స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో కొనసాగుతున్న ఫారం 6,7,8 ద్వారా వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను బుధవారం ఆర్డీవో రాములుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 , 19 సంవత్సరాల వయస్సున్న వారు తమ వివరాలు ఓటరు జా బితాలో నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాపై ఫిబ్రవరి 2న అభ్యంతరాలను, ఫిర్యాదులను పరిష్కరించనున్నామని చెప్పారు. 6వ తేదీన పారామీటర్లు పరిశీలించి తుది జాబితా ప్రచురణకు ఎన్నికల సంఘం అనుమతి కోరుతామని తెలిపారు. 8వ తేదన తుది జాబితా ప్రచురించనున్నామని వివరించారు. అధికా రులకు దరఖాస్తుల పరిశీలన, ఆన్‌లైన్ నమోదుపై సూచనలు చేశారు.

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 31 : వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని అదనపు కలెక్టర్ రాహుల్ అన్నారు. బుధవారం నస్పూర్‌లోని కలెక్టరేట్ కార్యాలయంలో రోడ్లు భవనాల శాఖ అధికారులు, ఎంవీఐలు, అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 14 వరకు రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించనున్నామని చెప్పారు. ఇందులో భాగంగా వాహనదారులకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## సంస్థ అభివృద్ధికి కృషి చేయాలి

మందమర్రిటౌన్, జనవరి 31: సింగరేణి సంస్థ అభివృద్ధికి అధికారుల సంఘం పనిచేయా లని మందమర్రి ఏరియా జీఎం మనోహర్ తెలిపారు. ఇటీవల మందమర్రి ఏరియా సింగరేణి అధికారుల సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన కమిటీ నాయకులు బుధవారం జీఎంను ఆయన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పైడీశ్వర్, జాయింట్ సెక్రటరీ నాగవర్ధన్, సురేష్, రవి, కోశాధికారి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# అంతా గప్‌చుప్

- నస్పూర్ సర్వే నంబర్ 42లో భూకబ్జా
- టీఎన్‌జీవో సొసైటీకి కేటాయించిన భూమిలో వివాదాలు
- మూడు దశాబ్దాలుగా తెగని పంచాయితీ
- చేతులు మారిన లక్షల రూపాయలు?
- నివేదిక పూర్తయినా వెల్లడించని అధికారులు

నస్పూర్, జనవరి 31: నస్పూర్ భూకబ్జా వ్యవహారం కొలిక్కి రావడం లేదు. సర్వే పూర్తయినా అధికారులు వివరాలు వెల్లడించలేదని తెలుస్తోంది. అక్రమాలు బయటపడినప్పటికీ చర్యలు చేపట్టడంలో అధికారులు వెనుకడుగు వేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మూడు దశాబ్దాలుగా టీఎన్‌జీవోల పంచాయితీ కొనసాగుతూనే ఉంది. సర్వే చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకునేందుకు ఇప్పటి వరకు ముందుకు సాగకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సుమారు ఐదారు కోట్ల విలువైన భూమి కబ్జాకు గురైనట్లు అంచనా. ఈ నేపథ్యంలోనే లక్షల రూపాయలు చేతుల మారినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నస్పూర్ శివారులోని సర్వే నంబరు 42లో టీఎన్‌జీవో హౌసింగ్ సొసైటీకి గతంలో కేటాయించిన 32.02 ఎకరాల భూమి కబ్జాకు గురైందని అనుమానాలు తలెత్తడడంతో, తరచుగా భూమి వివాదాలు జరుగుతున్న నేపథ్యంలో గతేడాది ఆగస్టులో సర్వే నిర్వహించారు. టీఎన్‌జీవో సొసైటీ స్థలంలో మొదటి విడతలో నిర్మించిన ఇండ్లు, ఖాళీ ప్లాట్లను ఎవరికి కేటాయించారనే అంశాలతో సర్వే చేయడంతో పాటు ఇంకా మిగిలిన ఉన్న ఖాళీ స్థలంలో సర్వే చేశారు. ఈ సర్వేలో రెండు చోట్ల సుమారు 2.30 ఎకరాలకు పైగా భూమి కబ్జాకు గురైనట్లు గుర్తించినట్లు తెలుస్తోంది. అంతే కాకుండా మొదటి విడతలో కేటాయించిన ప్లాట్లలో దాదాపు 13 మంది ఇతరులు ఉన్నట్లు సమాచారం. టీఎన్‌జీవోకు చెందిన కొందరు నాయకులు 175 గజాల విస్తీర్ణం కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఇళ్ల నిర్మాణం చేసినట్లు తెలిసింది. అంతే కాకుండా పట్టా భూమి ఒక చోట ఉండగా ప్రభుత్వ భూమిలో ఓ నాయకుడు ఇంటిని నిర్మించినట్లు సర్వేలో గుర్తించినట్లు తెలుస్తోంది. సదరు ఇంటి యజమానికి అధికారులు నోటీసులు ఇటీవల ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.

**● బయటపడిందిలా..**

నస్పూర్‌లోని టీఎన్‌జీవో హౌసింగ్ సొసైటీకి చెందిన భూమి సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఓ వ్యక్తి సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేశారు. ముందుగా మంచిర్యాల ఆర్డీవో కార్యాల యంలో దరఖాస్తు చేయగా ఇక్కడి నుంచి అసిస్టెం ట్ డైరెక్టర్ భూ కొలతలు, ఎస్ఎల్ఆర్ కార్యాలయం కు ఆర్‌సీ నంబరు 1/324/2023 ద్వారా ఆర్‌టీఐ చట్టం -2005 అండర్ సెక్షన్ 6 (3) ద్వారా బదిలీ చేశా రు. భూ సర్వే, లాండ్ రికార్డు కార్యాలయ అధికారులు ఆతనికి ఏ10/ఆ ర్టీఐ/11/2024 ద్వారా ఇచ్చిన నివేదిక ఆధారంగా సర్వేలో తేలిన అంశాలు ఇలా ఉన్నాయి. హౌసింగ్ సొసైటీలో ప్లాటింగ్ ఏరియా-8.23 ఎకరాలు, పార్కు, టెంపుల్-37 గుంటలు, కబ్జా-30 గుంటలు, కలెక్టరేట్ రోడ్డు- 1.38 ఎకరాలు, సబ్‌స్టేషన్- 2.00 ఎకరాలు, రిపోర్టర్లకు-10 గుంటలు, కబ్జా- 2 ఎకరాలు, అస్థిరమైన భూమి-12.18 ఎకరాలు, బ్యాలెన్ ఏరియా-3.04 ఎక రాలు ఉన్నట్లు నివేదిక ద్వారా వెల్లడైంది. టీఎన్‌జీవోకు చెందిన నేతలు కొందరు నిబంధనలకు విరుద్ధంగా విస్తీర్ణం పెంచి ఇళ్ల నిర్మాణం చేసినట్లు ఆరోపణలు వ్యక్తమ వుతున్నాయి.

**సర్వే పూర్తి కాలేదు..**



నస్పూర్‌లో సర్వే నంబరు 42లో టీఎన్‌టీవో సొసైటీకి కేటాయించిన భూమిపై పలు కోర్టు కేసులు ఉన్నాయి. టీఎన్‌జీవో సొసైటీకి కేటాయించిన భూమి హద్దులను గుర్తించాం. సర్వే ఇంకా పూర్తి కాలేదు. సర్వే పూర్తి స్థాయిలో అయిన తర్వాత వివరాలు వెల్లడిస్తాం.

- వాడాల రాములు, మంచిర్యాల ఆర్డీవో



టీఎన్‌జీవో కాలనీలో కొలతలు తీస్తున్న సర్వేయర్లు(ఫైల్)

**● ఆది నుంచి వివాదాలే..**

మంచిర్యాల టీఎన్‌జీవో హౌసింగ్ సొసైటీకి 1993లో నస్పూర్ శివారులోని సర్వే నంబరు 42లో 32.02 ఎకరాల భూమిని అధికారులు కేటాయించారు. 1954కు ముందుగానే ఇదే భూమిని దళిత కుటుంబాలు సాగు చేస్తూ జీవిస్తున్నారు. దళిత కుటుంబాలకు చెందిన భూములనే టీఎన్‌జీవో హౌసింగ్ సొసైటీకి కేటాయించడంపై రైతులు అభ్యంతరం చెప్పారు. అధికారుల చుట్టూ ఎన్ని సార్లు తిరిగినా సమస్య పరిష్కారం కాకపోవడంతో రైతులు 2010లో కోర్టును ఆశ్రయించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు న్యాయస్థానాల్లో కేసులు కొనసాగుతున్నాయి, ఇదే అదనుగా కొందరు భూమి కబ్జాకు పాల్పడ్డారు. టీఎన్‌జీవో సొసైటీకి కేటాయించిన భూమిపై ఫిర్యాదులు ఎక్కువ కావడంతో సర్వే చేయాలని అధికారులు నిర్ణయించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు టీఎన్‌జీవో సొసైటీకి కేటాయించిన భూమి సర్వే చేసి నివేదిక ఇవ్వాలని మంచిర్యాల ఆర్డీవో వాడాల రాములు గతేడాది ఆర్డర్ నంబరు బి/1205/2023, తేది. 26.08.2023న ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ, మున్సిపల్, పోలీస్, జిల్లా భూ సర్వే విభాగం అధికారులు నాలుగు బృందాలుగా ఆగస్టు 29న ప్రారంభించిన సర్వే రెండు, మూడు రోజులు నిర్వహించారు. సర్వేలో ఆసక్తికరమైన విషయాలు బయటపడినా అధికారులు వాటిని పరిగణలోకి తీసుకుని కబ్జాదారులపై చర్యలు చేపట్టకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సర్వే ఆధారంగా వెల్లడైన అంశాలను పరిగణలోకి తీసుకుని అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



టేకుమట్లలో కమ్యూనిటీ హాలును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేక్

జైపూర్, జనవరి 31: ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామి అన్నారు. బుధవారం మండలంలోని టేకుమట్ల గ్రామంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో రూ. 62 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాలును ఆయన ప్రారంభించారు. అలాగే వేలాల గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ. 23 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, గంగిపెల్లిలో పల్లె దవాఖానాను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చి ఆరు గ్యారంటీ హామీలకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆరు పథకాల అమలుకు సన్నాహాలు కొనసాగుతున్నాయని చెప్పారు. చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. గత పాలకుల హాయంలో చెన్నూరు నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధి చెందలేదని వివరించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, సర్పంచులు గోనె సుమలత, శ్యామల, లింగారెడ్డి , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ క్యాలెండర్ల విడుదల

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 31: జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నూతన సంవత్సరం క్యాలెండర్లను బుధవారం సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో యువజన హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు , పోరాటాలు చేసిన ఘనత యువజన సమాఖ్యదని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి లింగం రవి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొంకుల రాజేష్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు సత్తయ్యదుర్గ ప్రసాద్, పోచన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యం

దండేపల్లి, జనవరి 31: ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, బడుగు బలహీన వర్గల అభ్యున్నతికి పాటుపడుతామని ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ అన్నారు. దండేపల్లి మండలం చింతపల్లిలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా రూ. 2లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయం భవనాన్ని బుధవారం సర్పంచు అక్కల దేవేంద్రతో కలిసి ఎంపీపీ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేముల మల్లేషం, ఉప సర్పంచు అక్కల తిరుపతి, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరానికి స్పందన

దండేపల్లి, జనవరి 31: మండలంలోని మ్యాదరిపేటలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ సతీమణి స్రవంతి జన్మదినం సందర్భంగా బుధవారం రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగన్ మోహన్ హాస్పటల్ దగ్గర నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వెరబెల్లి స్రవంతి పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 400 మందిప్రజలు హాజరై ఉచితంగా కటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం బీజేపీ నాయకులు స్రవంతిచేత కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షకార్యదర్శులు గోపతి రాజయ్య, బందెల రవిగౌడ్, గూడెం పీఏసీఎస్ చైర్మన్ బెడుద సురేష్, సర్పంచులు లక్ష్మణ్, రాజేశ్వరీ, ఎంపీటీసీలు చుంచు మల్లవ్వ-లక్ష్మయ్య, మౌనిక, అమృతబాయి, మల్లేష్, కిషన్, సంతోష్, మహేష్, రవీందర్, సుగుణ, మంజుభార్గవి, తులసి, యుగేందర్, బుచ్చన్న, నరేష్ పాల్గొన్నారు.

## సంఘం అభివృద్ధికి కృషి

శ్రీరాంపూర్, జనవరి 31: రెడ్డి సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని ముఖ్య అతిథులు సింగరేణి ఆర్కె 5 గ్రూప్ ఏజెంట్ ఏవీరెడ్డి, క్వాలిటీ మేనేజర్ కె వెంకటేశ్వర్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ కె అమర్‌నాథ్ రెడ్డి, డిప్యూటీ పర్సనల్ అధికారి దేవేందర్ రెడ్డి, అండర్ మేనేజర్లు చంద్రశేఖర్ రెడ్డి, మోహన్‌రెడ్డి అన్నారు. నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో నస్పూర్ మున్సిపాలిటీ రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. అతిథులను రెడ్డి సంఘం సభ్యులు సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు అనుమాం డ్ల వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దూదిపాల విజయపాల్ రెడ్డి, నస్పూర్ ప్రధాన కార్యదర్శి మోతె రాఘవరెడ్డి, ఉపాధ్యక్షులు పింగిలి రాంరెడ్డి, కొమ్మిడి మల్లారెడ్డి, కార్యదర్శులు పుప్పిడి బాపురెడ్డి, మోరపల్లి రాంచంద్రారెడ్డి, మోర పల్లి అశోక్‌రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పాకాల మహిపాల్ రెడ్డి, చెరుకు చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఐరెడ్డి తిరుపతి రెడ్డి, అన్‌రెడ్డి సమ్మిరెడ్డి, పోరెడ్డి లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలి

భీమారం, జనవరి 31: భీమారం నుంచి ఆరేపల్లి, మద్దికల్, కొత్తపల్లి గ్రామాల మీదుగా, సుద్దాల నుంచి చెన్నూరు వైపు ఆర్టీసీ బస్సును నడిపించాలని బుధవారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామికి మద్దికల్ మాజీ సర్పంచు డేగ రమేశ్, మాజీ ఉపసర్పంచు ఓడేటి సంజీవ్‌రెడ్డి వినతి పత్రం అందించారు. బస్సులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మహిళలు ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకోలేపోతున్నారన్నారు. స్పందించిన ఎమ్మెల్యే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు నడిచేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాజిరెడ్డి, మల్లేష్, బక్కయ్య, రాజేష్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణహిత తీరంలో ఎన్‌డీఆర్ఎఫ్ బృందాల పర్యటన

కోటపల్లి, జనవరి 31: మండలంలోని అర్జునగుట్ట లక్ష్మీపూర్ , బోరంపల్లి, ఎర్రాయిపేట గ్రామాల పరిధిలోని ప్రాణహిత గోదావరి నది తీర ప్రాంతాల్లో బుధవారం ఎన్‌డీఆర్ఎఫ్ (నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) బృందాలు పర్యటించాయి. వర్షాకాలంలో వరదలు, నదుల ప్రవాహ వేగంతో వాటిల్లే నష్టాలపై అంచనా వేశాయి. నదుల వరదల వల్ల ఎక్కడ నష్టం జరుగుతుంది, ఏ గ్రామాలకు ఇబ్బందులు తలెత్తుతాయి, ఎన్ని ఎకరాల్లో పంటలు నీట మునుగుతయన్న వివరాలు రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరిశీలన అనంతరం సేకరించిన అంశాలను నివేదిక రూపంలో ప్రభుత్వానికి అందజేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌డీఆర్ఎఫ్ బృందం సభ్యులు సురేష్, ఫైర్‌మెన్ రమేశ్‌బాబు, ఆర్ఐ రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ భారత్ బంద్ పోస్టర్ల ఆవిష్కరణ

జన్నారం, జనవరి 31: మండల కేంద్రంలో సీఐటీయూ నాయకులు ఫిబ్రవరి 16న చేపట్టే దేశ వ్యాప్త కార్మికుల సమ్మె - గ్రామీణ భారత్ బంద్ పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రంజిత్‌కుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి 16న చేపట్టే బంద్‌లో అందరు పాల్గొని విజ యవంతం చేయాలని కోరారు. అనంతరం సీఐటీయూ మండల కన్వీనర్‌గా రమేశ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బుచ్చన్న, నారాయణ, సత్తన్న, లచ్చన్న, భూమయ్య, నీరజ, సువర్ణ, లక్ష్మి పాల్గొన్నారు.

## సమ్మక్క జాతర ఏర్పాట్లు ప్రారంభం



సమ్మక్క సారాలమ్మ జాతరకు చదును చేసిన మైదానం

మందమర్రిటౌన్, జనవరి 31: స్థానిక పాలవాగు ఒడ్డున అటవీ ప్రాంతంలో ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న సమ్మక్క సారాలమ్మ జాతరకు సింగరేణి యాజమాన్యం ఏర్పాట్లను ప్రారంభించింది. ట్రాక్టర్‌లతో భూమిని చదును చేయడంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు. మరో రెండు, మూడు రోజుల్లో జాతర వద్ద ఏర్పాటు చేసుకునే దుకాణాలకు వేలం పాటలు నిర్వహించనున్నారు. ఏరియా జీఎం మనోహర్ ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్నారు.

## విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి సారించాలి

నెన్నెల, జనవరి 31: పంట దిగుబడులను నేరుగా అమ్మడం కంటే విలువ ఆధారిత ఉత్పత్తులతో అధిక లాభాలు సాధించేలా రైతులను ప్రోత్సహిం చాలని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ రాష్ట్ర ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. మండల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు ఉత్పత్తిదారుల కంపెనీ, వ్యవసాయ అద్దె పరికరాల కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. స్థానిక ఎఫ్‌పీసీలో పంట ఉత్పత్తుల తయారీ విధానాన్ని... ఎరువులు, విత్తనాల విక్రయాలు, సాగు అద్దె యంత్రాల గూర్చి నిర్వాహకు లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సలహాలు సూచనలు చేశారు. ఎఫ్‌పీసీలతో రైతులు స్థిరమైన ఆదాయంతో వృద్ధి, మార్కెట్ మోసాలు లేకుండా, రైతులకు గిట్టుబాటు ధర అందేలా చూడాలన్నారు. అధునాతన సాంకేతికత, విజ్ఞానం, వనరులు, మార్కెటింగ్, చిన్న సన్నకారు రైతులకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పించాలని సూచించారు. సంఘంలో రైతుల సభ్యత్వాలు పెంచాలని తెలి పారు. ఎఫ్‌పీసీ నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో డీపీఎం సంజీవ్, నెన్నెల, భీమిని ఏపీఎంలు విజయలక్ష్మి, ప్రకాష్ గౌడ్, సీసీలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఎఫ్‌పీసీలో ఉత్పత్తులను పరిశీలిస్తున్న రాష్ట్ర ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్

## మహాసభకు తరలిరావాలి

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 31: ఖమ్మంలో మార్చి 3,4,5 తేదీల్లో నిర్వహించే సీపీఐఎంఎల్ ప్రజాపంథా, రెవల్యూషనరీ ఇన్షియేటివ్, పీసీసీ మూడు పార్టీల విలీన మహాసభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సీపీఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా సెక్రటేరియట్ సభ్యురాలు రమక్క, రాష్ట్ర కమిటీ సభ్యుడు నంది రామయ్య కోరారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మొదటి రోజు వేలాది మందితో బారీ ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందన్నారు. దేశంలో , రాష్ట్రంలో వర్తమాన దేశ విప్లవానికి, అభివృద్ధికి సంబంధించిన విషయాలు చర్చించనున్నామని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్‌లకు అప్పగించేందుకు కుట్రలు చేస్తుందన్నారు. ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో మోదీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్, నాయకులు బాపురావు, బాపు, లక్ష్మీకాంతం, సురేష్, రమాదేవి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కబడ్డీ పోటీలు

బెల్లంపల్లి, జనవరి 31: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియన్ కళాశాలలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలల అండర్ -17 బాల బాలికల కబడ్డీ పోటీలు బుధవారం ముగిశాయి. విజేతలకు బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, గురుకుల పా ఠశాల ప్రిన్సిపాల్ సైదులు, జిల్లా ఫిజికల్ డైరెక్టర్ బాబు రావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సినిమా వార్తల కోసం www.andhrajyothy.comను క్లిక్ చేయండి


రేపే బ్రహ్మాండమైన విడుదల




శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,6.00
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 6.00,900 | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,6.15 | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15pm
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.15pm | లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.00pm
టివోలి - సికింద్రాబాద్ 2.00pm | రాఘవేంద్ర - మల్కాజిగిరి 4.55pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | తాళ్లూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 5.55pm | మంత్రామాల్ - అత్తాపూర్ 4.50pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.35pm | సుధా - శాలిబండ 5.10pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.35pm | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 7.35pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.45,7.35 | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.15pm
ఆర్.కె. - బంజారాహిల్స్ 5.00pm | ఏషియన్ సినీమాక్స్ - ఆర్.సి.పురం 10.30pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.10pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 1.25pm
గలేరియా - పంజాగుట్ట 1.10pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 4.35pm | ఏషియన్ రాధిక - కాప్రా 7.35pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 1.15pm | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.35pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 1.25pm | ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 10.45pm
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 4.30pm | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.55pm
అట్రియమ్ - గచ్చిబౌలి 4.35pm | సినిమాస్ - బాలానగర్ 4.45pm
ఎస్2 నోవం - మల్లాపూర్ 7.50pm | సినిమాస్ - చందానగర్ 1.55pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 4.30pm | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30pm
ఎం.పి.మాల్ - కాచిగూడ 4.50pm | మూవీటైమ్ - అమీర్‌పేట్ 6.30pm
జిఎస్ఎమ్ - మదీనాగూడ 10.10pm | ఎస్.ఎల్.ఎన్. - గచ్చిబౌలి 7.15pm
నెక్లెస్ సత్య - కావాడిగూడ 1.20pm | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి 5.15pm | షా షైహిన్షా - చింతల్
పి.సి.ఐ.ఎల్ - మల్కాజిగిరి 5.05pm | జెపి సినిమాస్ - చందానగర్ 4.15pm

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 6.15,9.15 | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30 | శ్వేత 70ఎంఎం ఎ/సి - కాటేదాన్ 6.00pm

రేపే బ్రహ్మాండమైన విడుదల



ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 6.15pm | శ్వేత 70 - కాటేదాన్ 11.15am

రేపే బ్రహ్మాండమైన విడుదల



PVR సినిమాస్ - ఎర్రమంజిల్ 11.10am | INOX జిఎస్ఎమ్ - మదీనాగూడ 11.45pm
PVR ఎస్2 - వరంగల్ 11.30am | PVR సినిమాస్ - ఆర్మూర్ 11.00am
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

రేపే బ్రహ్మాండమైన విడుదల




PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 1.40pm
PVR సినిమాస్ - ఎర్రమంజిల్ 5.00pm
INOX జిఎస్ఎమ్ - మదీనాగూడ 2.00pm
INOX నెక్లెస్ సత్య - కావాడిగూడ 1.10pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.20pm
SKML MOTION PICTURES 9299992173

రేపే బ్రహ్మాండమైన విడుదల




శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 2.00,9.00
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15
ఇంద్రనాగేంద్ర 70ఎంఎం - కర్మన్‌ఘాట్ 7.30,9.30
సాయిపూజ 70 - సూరారం 11.00,2.00,6.00,9.00

రేపే బ్రహ్మాండమైన విడుదల



BLOCKBUSTER విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రేపే బ్రహ్మాండమైన విడుదల



PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.35am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50am
PVR సినిమాస్ - ముసారాంబాగ్ 10.00am
INOX జిఎస్ఎమ్ - మదీనాగూడ 11.00am
INOX నెక్లెస్ సత్య - కావాడిగూడ 10.30pm
PVR ఎస్2 70 - వరంగల్ 10.30am
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట
GANESH BHARI 9296509333

## ప్రజల మధ్య ఉంటా.. అధైర్య పడొద్దు

దండేపల్లి, జనవరి 31: ఎన్నికల్లో ఓడినా, గెలిచినా ప్రజల మధ్య ఉంటూ అందరికి సేవ చేస్తానని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. బుధవారం దండేపల్లి మండలం గూడెం, నంబాల వెల్గనూర్, కాసిపేట, కొండాపూర్, ద్వారక గ్రామాల్లో ఆయన పర్యటించారు.

## పొనకల్ పీఏసీఎస్ ఛైర్మన్‌గా రవి ఎన్నిక

జన్నారం, జనవరి 31: మండలంలోని పొనకల్ ప్రాథమిక రైతు సహకార సంఘం ఛైర్మన్‌గా రేండ్లగూడ గ్రామానికి చెందిన అల్లం రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత ఛైర్మన్ శీలం రమేశ్‌పై మంగళవారం సహకార సంఘం డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాసం తీర్మానం నెగ్గడంతో బుధవారం డీసీవో నర్సయ్య పర్యవేక్షణలో నూతన ఛైర్మన్ ఎన్నిక నిర్వహించారు. మొత్తం 13 మంది డైరెక్టర్లలో 9 మంది డైరెక్టర్లు రేండ్లగూడ డైరెక్టర్ అల్లం రవికి మద్దతుగా చేతులు ఎత్తారు. దీంతో అల్లం రవి ఛైర్మన్‌గా ఎన్నికైనట్లు డీసీవో తెలిపారు.

## పోషకాహారంతో ఆరోగ్య పరిరక్షణ

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 31: అంగన్‌వాడీ కేంద్రాలద్వారా గర్భిణులు, బాలింతలు, కిశోరబాలికలు, 0-5పిల్లలకుసకాలంలో పోషకాహారం అందించడం ద్వారా ఆరోగ్యపరిరక్షణకు కృషిచేస్తున్నామని జిల్లాస్త్రీశిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి చిన్నయ్య అన్నారు. చెన్నూరు, లక్షెట్టిపేట, ప్రాజెక్టులను యునిసెఫ్ రాష్ట్ర ప్రతినిధి శివాల్కర్‌రెడ్డి, రాష్ట్ర ఐటీ కమిటీ ప్రతినిధి హరిణిసీలేష్‌తో కలిసి బుధవారం సందర్శించారు.






# ప్రజలకు సేవ చేస్తేనే గౌరవం

- మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్
- సర్పంచ్‌లకు సన్మానం

దండేపల్లి, జనవరి 31: ప్రజలకు అందుబాటులో ఉండి మంచి సేవలు చేస్తే వారికి సమాజంలో మంచి గౌరవం దక్కుతుందని మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్ అన్నారు. రాజుగూడ సర్పంచు మర్సుకోల లచ్చుపటేల్, ఉప సర్పంచు బట్టు రాజయ్యతో పాటు పాలకవర్గాన్ని బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పుట్టపాక తిరుపతి, పంచాయతీ కార్యదర్శి మౌనిక, స్థానిక నాయకులు దయాకర్, శంకర్, భీమయ్య, వార్డు సభ్యులు రాజేందర్, బాబాజీ,అనసూర్య, పద్మ, సుజాత, రాజవ్వ, కోఆప్షన్ మెంబర్ రజిత, భీమయ్య, భగవంతరావు, తదితరులు పాల్గొన్నారు. మ్యాదరిపేటలో గ్రామ సర్పంచ్ ధాంకా లక్ష్మణ్‌ను బీజేపీ నాయకులతో కలిసి రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వెరబెల్లి స్రవంతి సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షకార్యదర్శులు రాజయ్య, రవిగౌడ్, నాయకులు సంతోష్, మహేష్, కిషన్,మల్లేష్, అశోక్, లక్ష్మయ్య, నర్సింగ్, నరేష్, తది తరులు పాల్గొన్నారు.

**లక్షెట్టి పేట రూరల్:** లక్షెట్టిపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అన్నం మంగ అధ్యక్షతన సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ ఆధ్వర్యంలో ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి ఎంపీఓ వరప్రసాద్ పంచాయితి కార్యదర్శులు సర్పంచులను శాలువా పూల మాలలతో సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేవెందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జైపూర్:** మండలంలోని కాన్కూర్ గ్రామ సర్పంచు వెంకటేశ్వర్‌గౌడ్, ఉపసర్పం చు, వార్డు సభ్యులను బుధవారం గ్రామస్థులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. బుధ వారంతో వీరి పదవీ కాలం పూర్తి కావడంతో గ్రామానికి చేసిన అభివృద్ధిని కొనియాడుతూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

**కోటపల్లి:** మండలంలోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీల పదవీ కాలం పూర్తి కానుండడంతో బుధవారం కోటపల్లి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు సదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచులను, ఎంపీటీసీలను సత్కరించికి జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ మంత్రి సురేఖరామయ్య, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ అస్గర్, ఎంపీడీవో భాస్కర్, ఎంపీవో అక్తర్, ఏపీవో వెంకటేశ్వర్లు, పంచాయతీల కార్యదర్శులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.


జైపూర్ మండలం కాన్కూర్‌లో సర్పంచును సన్మానిస్తున్న గ్రామస్థులు

**మందమర్రిరూరల్:** మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో పదవీ కాలం ముగుస్తున్న సందర్భంగా గ్రామ సర్పంచు తిరుపతి, ఉపసర్పంచు సురేందర్‌లను పంచాయతీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. వారు చేసిన అభివృద్ధిని కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

**కన్నెపల్లి:** మెట్‌పల్లి పంచాయతీలోని మన్నెగూడెం ఎంపీపీఎస్ పాఠశాలలో బుధవారం సర్పంచు కరిపిత లక్ష్మీభీమయ్య, ఉపసర్పంచు సుధాకర్, వార్డు సభ్యులను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు చెన్న కేశవులు మాట్లాడుతూ గ్రామ సర్పంచు, ఉపసర్పంచు పాఠశాల అబివృద్ధికి కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్‌లు రమేశ్ వేణుగోపాల్‌రావు,కుమార్, గణేష్, చెన్నకేశవులు పాల్గొన్నారు.

**జన్నారం:** పొనకల్ గ్రామపంచాయతీలో సర్పంచు, ఉపసర్పంచు, వార్డు సభ్యులు,కో ఆప్షన్ సభ్యుల పదవీ కాలం ముగియడంతో వారిని ఘనంగా సన్మానించారు. శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచు జక్కు భూమేష్, ఉపసర్పంచు బాలసాని శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాహుల్, బిల్ కలెక్టర్ అనిల్‌కుమార్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ● సంక్షిప్తం..

● నెన్నెల: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్టు భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తునట్టు ఎంఈవో మహేశ్వర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

● బెల్లంపల్లి: పట్టణంలోని తెలంగాణ మైనార్టీ బాలికల పాఠశాల, కళాశాలలో అడ్మిషన్‌ల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌పై బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి మొదలైన ఈ ర్యాలీ కాంటా చౌరస్తా మీదుగా ఏఎంసీ మీ సేవ వరకు కొనసాగింది.

- కాంగ్రెస్ నాయకుల పేగులు తీసి బొంద పెడతానని వ్యాఖ్యలు చేసి మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు మాట్లాడారు.

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌పై మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని మాలమహానాడు నాయకులు అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో పలువురు మాట్లాడారు.

● శ్రీరాంపూర్: జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాల, బాలికల రగ్బీ ఎంపిక పోటీలు గురువారం ఉదయం 10గంటలకు శ్రీరాంపూర్‌లోని విశ్వశాంతి పాఠశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా రగ్బీ అసోసియేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్(బీఎంఎస్) అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య బహిరంగ చర్చకు సిద్ధమా అని మాజీ కేంద్ర కార్యవర్గ సభ్యుడు కాదాసి భీమయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తనపై అసత్యాలను ప్రచారం చేసి, యూనియన్ నుంచి తొలగించడం సమంజసం కాదని పేర్కొన్నారు.

● తాండూర్: సీఎం రేవంత్‌రెడ్డి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌వెంకట స్వామి, కాంగ్రెస్ నాయకులపై మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ ఈసా అన్నారు. బుధవారం తాండూర్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు.

● మంచిర్యాల కలెక్టరేట్ : జిల్లా కేంద్రంలోని రాముని చెరువు కట్ట ఓపెన్ జిమ్ ఆవరణలో చెరువు వాకర్స్ అసోసియేషన్ నాయకులు బుధవారం ప్రజాయుద్ధ నౌక గద్దర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

● వేమనపల్లి: మండల కేంద్రంలో విద్యార్థి సంఘాల నా యకులు గద్దర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

● జన్నారం: తెలంగాణ యాదవ జర్నలిస్టుల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆత్మీయ సమావేశాన్ని జన్నారంలోని పీఆర్‌టీయూ భవనంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అడహక్‌కమిటీ సభ్యులు నాగరాజు, హరికృష్ణ హాజరయ్యారు.

- మండలంలోని కామన్‌పల్లి గ్రామానికి చెందిన సాట్ల సత్యం అనే గల్ఫ్ కార్మికుడు అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా కామన్‌పల్లి గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నాయకులు పరామర్శించారు. రూ. 11, 500 ఆర్థిక సహాయం అందజేశారు.

● లక్షెట్టిపేట రూరల్ : లక్షెట్టిపేట పట్టణంలోని వైశ్య భవ నంలో పాపిరెడ్డి సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు జోనల్‌స్థాయి టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. సంస్థ రాష్ట్ర బాధ్యుడు గంప రవీందర్ జోనల్ కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ లక్షెట్టిపేట దండేపల్లి జన్నారం హాజీపూర్ మండలాలకు చెందిన విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ప్రతిభ చాటిన వారికి బహుమతులు అందజేశామని తెలిపారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

బెల్లంపల్లి, జనవరి 31: బెల్లంపల్లి రైల్వేస్టేషన్ సమీపంలోని పాత నీటి బావిలో గుర్తు తెలియని పురుషుడి మృతదేహం లభ్యమైనట్లు టూ టౌన్ ఎస్సై రమేశ్ తెలిపారు. మృతుడి వయస్సు 50 సంవత్సరాల వరకు ఉంటుందని, అతడి ఒంటిపై బ్లూకలర్ షర్ట్, బ్లాక్ కలర్ పాయింట్ ఉన్నాయని చెప్పారు. మృతదేహాన్ని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## ఆహార పంటల సాగు విస్తీర్ణం పెంచాలి

కాసిపేట, జనవరి 31 : రైతులు వాణిజ్య పంటలను తగ్గించి ఆహార పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని జిల్లా వ్యవసాయాధికారి కల్పన అన్నారు. బుధవారం కాసిపేట మండలంలోని సోనాపూర్‌లో జొన్న, శనగ, మిరప పంటలను ఆమె పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. ఆమె మాట్లాడుతూ రైతులు ఎక్కువగా పత్తి పంటనే ఎంచుకుని సాగు చేస్తున్నారన్నారు. వాణిజ్య పంటల వల్ల భూమిలో సారం కోల్పోవడమే కాకుండా పంట దిగుబడి తగ్గుతుందనిదీంతో రైతులు నష్టపోతారన్నారు. రైతులు ఆహార పంటల సాగు విస్తీర్ణం పెంచడానికి కృషి చేయాలన్నారు. జొన్న పంటను పక్షుల బారి నుంచి కాపాడుకునేందుకు గాజు బాటిల్‌ను వెదురు బొంగులకు కట్టి శబ్దం వచ్చే విధంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో అంజలి, రైతులు పెంద్రం సింగ్, కనకరావు తదితరులు పాల్గొన్నారు.

## 'కోదండరామ్‌కు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి'

ఏసీసీ, జనవరి 31 : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రొఫెసర్ కోదండరామ్‌కు క్షమాపణ చెప్పాలని తెలంగాణ జన సమితి నాయకులు అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు మాట్లాడుతూ ప్రొఫెసర్ కోదండరామ్ తెలంగాణ ఉద్యమంలో టీజేఏసీ ఛైర్మన్‌గా అన్ని రాజకీయ పార్టీలను, సంఘాలను , ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వరాష్ట్రం సాకారమయ్యేలా పోరా డారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం అయిన కేసీఆర్ కావాలని అణిచవేత కుట్రలకు పాల్పడ్డాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీగా నామినేట్ చేస్తే కోర్టుకు వెళ్లి ప్రమాణ స్వీకారం చేయకుండా బీఆర్ఎస్ అడ్డుకుందన్నారు. కేసీఆర్ ధోరణిని ప్రజలు ఛీ కొడుతున్నారని చెప్పారు. కోదండరామ్‌ను ఎమ్మెల్సీ కాకుండా కేసీఆర్, కేటీఆర్‌లు అడ్డుకోలేరని తెలిపారు. కార్యక్రమంలో జన సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాబన్న, జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోనెల శ్రీనివాస్, బచ్చలి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగంపై డీఎల్‌పీవో విచారణ

తాండూర్, జనవరి 31: పంచాయతీకి సంబంధించిన నిధులను పంచాయతీ కార్యదర్శి, సర్పంచు దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై బుధవారం డివిజనల్ పంచాయతీ అధికారి ఫణీందర్‌రావు తాండూర్ గ్రామపంచాయతీలో సర్పంచు, కార్యదర్శి, వార్డు సభ్యుల సమక్షంలో విచారణ చేపట్టారు. తాండూర్ గ్రామపంచాయతీలో మంగళవారం సర్పంచు అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశంలో కొందరు వార్డు సభ్యులు నిధుల దుర్వినియోగంపై నిరసన చేపట్టగా డీఎల్‌పీవో విచారణ చేపట్టారు. వార్డు సభ్యుల అనుమతి, తీర్మానాలతో అభివృద్ధి పనులకు నిధులను కేటాయించామని, వాటికి సంబంధించిన రికార్డులు కూడా ఉన్నాయని ఆ రికార్డులను డీఎల్‌పీవోకు చూపించారు. నిధుల దుర్వినియోగంపై సర్పంచు, కార్యదర్శులపై వార్డు సభ్యులు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే ఫిర్యాదులపై విచారణ చేపట్టి నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తానని డీఎల్‌పీవో తెలిపారు. కార్యక్రమంలో తాండూర్ ఎంపీవో సత్యనారాయణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.






# సర్పంచ్‌లు, పాలకవర్గ సభ్యులకు సన్మానం


గుండిలో సర్పంచ్, పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


బెజ్జూరులో సన్మానిస్తున్న జడ్పీటీసీ, అధికారులు


వాంకిడిలో సన్మానిస్తున్న జడ్పీటీసీ, తదితరులు

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 31: మండలంలోని గుండి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, పాలకవర్గం పదవీకాలం పూర్తికావడంతో బుధవారం అధికారులు, ప్రజాప్రతినిధులు వారిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మల్లేష్, ఏఎంసీ డైరెక్టర్‌లు శ్యాంరావు, పోశన్న, ఆశన్నపాల్గొన్నారు.

**బెజ్జూరు:** రైతువేదికలో జడ్పీటీసీ పుష్పలత, ఎంపీడీవో మాధవి, ఎంపీవో రమేష్‌రెడ్డి తదితరులు 22 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లను, ఉపసర్పంచ్‌లను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పర్వీన్‌సుల్తానా, వెంకన్న, జావీద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

**వాంకిడి:** వాంకిడి సర్పంచు బండె తుకారం తోపాటు వార్డుసభ్యులను జడ్పీటీసీ అజయ్‌కుమార్ సన్మానించారు. ఈ సంద్భంగా పుష్ప గుచ్ఛం అందించి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలోకార్యదర్శి శివకుమార్, కోఆప్షన్ సభ్యులు అశోక్, వినోద్ పాల్గొన్నారు.

**కెరమెరి:** ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సర్పంచ్‌లను ఎంపీపీ మోతీరాం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ద్రుపతాబాయి, వైస్‌ఎంపీపీ కలాం, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు బయ్యనబాయి, రజిత, భాగ్యలక్ష్మి, తులసీరాం, సోము, మధుకర్, గుణవంతరావు తదితరులు పాల్గొన్నారు.

**జైనూర్:** గ్రామాలను అభివృద్ధి పర్చడంలో సర్పంచులు కీలకపాత్ర పోషించారని ఎంపీపీ కుంర తిరుమల అన్నారు. మండలంలోని సర్పంచులను ఎంపీడీవో సమావేశ మందిరంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీఛైర్మన్ కనక యాదవ్‌రావ్, ఎంపీడీవో ప్రభుదయ, వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్, పంచాయత్‌రాజ్ ఏఈ చంద్రశేఖర్, ఎవో పవన్‌కుమార్‌మడావి భీంరావ్ పాల్గొన్నారు.

**సిర్పూర్(టి):** సిర్పూర్(టి) గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తఫీమాపర్వీన్ తోపాటు పాలకవర్గసభ్యులను ఈవో కృష్ణమూర్తి సన్మానించారు. కార్యక్రమంలో మహేష్, సీనియర్ అసిస్టెంట్ సంతోష్, సిబ్బంది ఉన్నారు.

## ప్రజల సౌలభ్యం కోసమే గ్రామపంచాయతీ కార్యాలయం


గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

లింగాపూర్, జనవరి 31: ప్రజలసౌలభ్యం కోసమే గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభించామని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. మండలంలోని కంచన్‌పెల్లిలో బుధవారం ఎమ్మెల్యే గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు లింగాపూర్ మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం సర్పంచ్ జ్యోతిరాం తదితరులను సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అడెలక్యానాయక్, మండల బీఆర్ఎస్ పార్టీఅధ్యక్షుడు ఆత్రం అనీల్ కుమార్, గ్రామపటేల్ భీంరావ్ తదితరులు పాల్గొన్నారు.

### సహకార కేంద్రం ద్వారా కందుల కొనుగోలు

**జైనూర్:** మండలకేంద్రంలోని సహకారకేంద్ర కార్యాలయం ద్వారా కందులు కొనుగోలు చేస్తామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. స్థానికమార్కెట్‌కమిటీ గోదాంలో బుధవారం సహకారఛైర్మన్ కొడప హన్ను పటేల్‌అధ్యక్షతన కందులకొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ డీఎం ప్రవీణ్‌రెడ్డి,సర్పంచ్ మేస్రాంలక్ష్మణ్, ఉన్నారు.

### భక్తులకు అన్నదానం..

జైనూరు మండలంలోని జంగాం జంగోలింగో పుణ్యక్షేత్రం భక్తులకు ఏసీఈఆర్పీ ఉయిక శంకర్ బుధవారం జంగాం ఘాట్ హనుమాన్ మందిరం ప్రాంగణంలో అన్నదానం నిర్వహించారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి భక్తులకు భోజనం వడ్డించారు. ప్రతిఒక్కరూ వివిధరంగాల్లో సేవలందించేందుకు ముందుకురావాలని కోరారు.

## ఆసుపత్రిని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్


ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

సిర్పూర్(టి), జనవరి 31: మండలకేంద్రంలోని ప్రభుత్వఆసుపత్రిని బుధవారం అదనపు కలెక్టర్ దీపక్‌తివారి తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని గదులను పరిశీలించారు. అలాగే మందుల నిలువలు, సిబ్బంది పని తీరును, రోజువారి రోగుల సంఖ్య, ఆహారం సరఫరా తదితరాలను పరిశీలించారు. ఖాళీపోస్టుల వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతామన్నారు. మండలకేంద్రంలో గ్రంథాలయంను ఏర్పాటు చేయాలని కోరుతూ పలువురు నిరుద్యోగులు, పాఠకులు విన్నవించుకోగా పాత సివిల్ గోదాంను గ్రంథాలయానికి కేటాయించాలని తహసీల్దార్ శ్రీనివాస్‌ను ఆదేశించారు. గ్రంథాలయంను గోదాంలోకి తరలించాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. గత సంవత్సరం ఫలితాలను పరిశీలించి ఈ సారి వందశాతం వచ్చేలా కృషిచేయాలని ఎంఈవో, ఉపాధ్యాయులు కృషిచేయాలని ఆదేశించారు. ఉత్తీర్ణత శాతం తక్కువ వస్తే బాధ్యత ఉపాధ్యాయులే వహించాల్సి వస్తుందన్నారు.








కందుల కొనుగోలును ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ వేణు

## కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 31: కందుల కొనుగోలుకేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు అన్నారు. బుధవారం మార్కెట్ యార్డులో కందులకొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఆసిఫాబాద్ మండలంలోని ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయనపేర్కొన్నారు. మార్కెట్‌కమిటీ కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ కందులు క్వింటాలుకు రూ.7950 ధర నిర్ణయించామన్నారు. మార్కెట్‌లో రోజువారి ప్రకారం ధరలను నిర్ణయిస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారిణి తారామణి, జడ్పీటీసీ నాగేశ్వర్‌రావు, ఎంపీపీ మల్లికార్జున్, సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు గోపాల్, సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.





గంగాపూర్ ఆలయం

# అభివృద్ధికి నోచుకోని బాలాజీ ఆలయం

ఈ నెలలోనే గంగాపూర్ జాతర

ప్రారంభం కాని పనులు

భక్తులకు కనీస సౌకర్యాలు కరువు

రెబ్బెన, జనవరి 31: ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన మండలంలోని గంగాపూర్‌లోని శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై నీలినీడలు తొలగటం లేదు. ఏళ్లు గడుస్తున్నా అభివృద్ధి పనులు ప్రారంభానికి నోచుకోవటం లేదు. ఆదాయం సమకూరుతున్నా వసతుల కల్పనకు ఒక్క రూపాయి ఉపయోగించడం లేదు. రెండో తిరుపతిగా ఘనమైన చరిత్ర కలిగిన ఆలయంపై పాలకుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కన్పిస్తోంది.

శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని మూడు రోజుల పాటు జాతర అంగరంగ వైభవంగా ఏటా నిర్వహిస్తారు. ఫిబ్రవరిలో జరిగే ఈ జాతరకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు వచ్చి ఇక్కడ మొక్కులు తీర్చుకుంటారు. దీంతో ఆలయానికి భారీగా ఆదాయం సమకూరుతోంది. గతేడాది జాతర నిర్వహణ వేలంతో పాటు కానుకల రూపంలో ఆలయానికి రూ.34.67 లక్షలు ఆదాయం వచ్చినప్పటికీ వార్షిక ఆదాయం ఖర్చులు రూ.20లక్షల పైనే ఉంది. అయినా కూడా ఆలయ అభివృద్ధిపై దృష్టిసారించటం లేదని భక్తులు పేర్కొంటున్నారు.

ఆలయం ఎదుట నిత్యం ప్రవహించే గంగాపూర్ వాగు పరిసరాలు ఎంతో ఆహ్లాదకరాన్ని ఇస్తుంటాయి. ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు జరిగినా కూడా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవటంతో ఆ ప్రక్రియ ఇప్పటి కీ కూడా రూపుదాల్చటం లేదు. వచ్చే నెలలో మాఘ శుద్ధ పౌర్ణమికి ఆలయంలో జాతర జరుగనుంది. గతేడాది రథోత్సవం సందర్భంగా భారీగా ట్రాఫిక్ ఏర్పడింది. జిల్లా ఎస్పీ, ఎంఎల్‌సీ లు సుమారు నాలుగు గంటల పాటు ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు రెబ్బెన మండల కేంద్రం నుంచి గంగాపూర్ ఆలయం వరకు డబుల్ రోడ్డు నిర్మించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఎన్నో ఏళ్లుగా భక్తులు డిమాండు చేస్తున్నారు.

ఆలయ ముందు ఉన్న వాగులో రెండేళ్ల క్రితం నిర్మించిన కల్వర్టు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. తాత్కాలిక మరమ్మతులు చేసినా శాశ్వత పరిష్కారం చూపడం లేదు. ఆలయంలో జాతరకు ఆలయ కమిటీ సభ్యులు రాష్ట్ర దేవదాయ ధర్మదాయశాఖ మంత్రితోపాటు స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్పీ ఛైర్మన్‌లకు ఆహ్వానం అందిస్తోంది. గతంలో రెండు పర్యాయాలు అప్పటి దేవదాయ శాఖ మంత్రి జాతరకు హాజరై రూ.5కోట్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు ఆచరణలోకి రాలేదు. నాయకులు ఇచ్చిన మాటలన్నీ కూడా నీటముటలే అయ్యాయని భక్తులు పేర్కొంటున్నారు. గతంలో దేవాదాయ శాఖ రూ.50 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆలయ ప్రాంగణంలో విశాలమైన ఓపెన్‌స్లాబు, రేకుల షెడ్డు నిర్మించాలని ప్రతిపాదనలు చేశారు. ఐతే ఇంతవరకు ఎలాంటి పనులు ప్రారంభించ లేదు. అతిథి గదుల నిర్మాణం, కల్యాణ మండపం, నిర్మాణం తదితర పనులు ప్రతిపాదనలకే పరిమితమయ్యాయి. ఇప్పటికైనా అధికారులు, నాయకులు వెంటనే స్పందించి పనులు ప్రారంభించాలని అంతా కోరుతున్నారు.



వరద తాకిడికి కొట్టుకుపోయిన కల్వర్టు

### ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి.. కె కిరణ్ కుమార్, రెబ్బెన



ఆలయ అభివృద్ధికి అందరూ కృషి చేయాలి. చారిత్మక ప్రాధాన్యత కలిగిన ఈ ఆలయాన్ని అభివృద్ధి చేసుకోవటం ఎంతో అవసరం దీనిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి. అలాగే రెబ్బెన నుంచి గంగాపూర్ ఆలయం వరకు డబుల్ రోడ్డు వేయాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.

### ప్రతిపాదనలు పంపించాం.. బాపిరెడ్డి, ఈవో, గంగాపూర్



శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన అభివృద్ధి పనులు, ఇతర అంశాలపై ఉన్నతాధికారులకు నివేదికలను పంపించాం. ప్రధానంగా రోడ్డు సమస్య, ఆలయానికి అవసరమయ్యే వివిధ గదులు తదితర వాటిని నిర్మించాలని నివేదికలను అందించాం.

## నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 31: నేటినుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ సారి విద్యాశాఖ కొత్తగా ఇంగ్లీష్‌లో ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్ష ఉండనుంది. గతేడాది ఫిబ్రవరి 15న ప్రాక్టికల్స్ జరిగగా ఈ ఏడాది 15రోజుల ముందే జరుగుతున్నాయి. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంతో పాటు ఒకేషనల్ చదువుతున్న విద్యార్థులు ఈ ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకానున్నారు. ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్షలకు హల్ టికెట్లను ఆయాకళాశాల లాగిన్‌లో ఉంటాయి. ప్రైవేటు యాజ మాన్యాలు ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

**అధికారుల నియామకం..**

ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు గాను జిల్లా వ్యాప్తంగా 23కేంద్రాలు ఉండగా ఒకఫ్లయింగ్ స్క్వాడ్‌లో ఇద్దరు సభ్యులు ఉంటారు. వారిలో ఫిజిక్స్, బయోసైన్స్ నుంచి అధ్యాపకులను నియమించారు. అలాగే తనిఖీలకుగాను పరీక్షల కన్వీనర్ నైతం శంకం, ఇద్దరు సభ్యులు ఉంటారు. హైపవర్ కమిటీలో కలెక్టర్ ఛైర్మన్‌గా లేదా ఒకరు నామిని, ఆర్‌జేడీ, డీఈబీ, డీఐఈవో సభ్యులుగా ఉంటారు. ఆయా కళాశాలలకు సంబంధించి ఒక సీఎస్, డీవోలు మొత్తం 23 మంది ఉంటారు.

**శని, ఆదివారాల్లోనూ పరీక్షలు:**

ప్రాక్టికల్ పరీక్షలు గతంలో శని, ఆదివారంలో ఉండేవి కాదు. ఈసారి 1నుంచి 15వరకు వరుసగా సెలవులేకుండా నిర్వహించనున్నారు. రెండో శనివారం, ఆదివారం కూడా ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు.

**ఏర్పాట్లు పూర్తి: నైతం శంకర్, డీఐఈవో**



ఇంటర్ ప్రయోగపరీక్షలకు ఏర్పాట్లు పూర్తిచేశాం. జిల్లా వ్యాప్తంగా 23పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశాం. ప్రయోగపరీక్షలకు జనరల్ విభాగంలో 2,816మంది విద్యార్థులు, ఒకేషనల్ విభాగంలో 1,546 మంది విద్యార్థులు ప్రయోగపరీక్షలకు హాజరు కానున్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు

కౌటాల, జనవరి 31: మండలంలోని తుమ్మిడి హెట్టి, కన్నెపల్లి గ్రామాల్లో బుధవారం ఐటీడీఏ ద్వారా మంజూరు అయిన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా ఏజెన్సీ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చరణ్‌దాస్, రాజేందర్‌గౌడ్, వానుపటేట్, మల్లయ్య, సత్తయ్యపాల్గొన్నారు.

**కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే..**

కౌటాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల నూతన భవనం పూర్తి చేస్తామని, అదనపు తరగతి గదులు నిర్మిస్తామని తెలిపారు.అంతకుముందు ఎమ్మె ల్యేను అధ్యాపకులు, ప్రిన్సిపాల్ శాలువాతో సన్మానించారు.

## కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

ఆసిఫాబాద్, జనవరి 31: జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని బుధవారం జిల్లా బీసీ యువజన సంఘం అధ్యక్షుడు ప్రణయ్ డీఐఈవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలో ఓ కళాశాల నిబంధనలకు విరుద్ధంగా డిగ్రీ, జూనియర్ కళాశాలను యజమాన్యం ఒకే బిల్డింగ్‌లో ఏర్పాటు చేశారని అన్నారు.

## చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

ఆసిఫాబాద్, జనవరి 31: నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈనెల3న తలపెట్టిన చలో ఢిల్లీని విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ నాయకులు కోరారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కళ్యాణ్, తిరుపతి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ తీసుకున్న నూతన జాతీయ విద్యావిధానం విద్యార్థుల భవిత వ్యాలను నాశనం చేయడమే అన్నారు. వెంటనే దానిని రద్దు చేయాలన్నారు.

## జంగుబాయి క్షేత్రాన్ని దర్శించుకున్న రాజురా ఎమ్మెల్యే

కెరమెరి, జనవరి 31: అడవిబిడ్డల ఆరాధ్య దైవం తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులో కొలువైన జంగుబాయిని బుధవారం మహారాష్ట్ర రాజురా ఎమ్మెల్యే సుభాష్ దోటే సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన ఆత్రం సుగుణ

జైనూర్, జనవరి 31: తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ మహిళా అధ్యక్షురాలు ఆత్రం సుగుణ బుధవారం హైదరాబాదులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ముగిసిన సెడ్మకి వంశీయుల పెర్సాపెన్ ఉత్సవాలు



పెద్ద దేవుడికి(పెర్సాపెన్)పూజలు చేస్తున్న ఆదివాసీలు

సిర్పూర్(యు), జనవరి 31: మండలకేంద్రంలోని ఖాతిగూడలో నాలుగైదురోజులుగా ఘనంగా కొనసాగుతున్న సెడ్మకి వంశీయుల పెద్ద దేవుడి(పెర్సాపెన్) ఉత్సవాలు బుధవారంతో ముగిసాయి. పెర్సాపెన్ ఉత్సవాలకు వివిధ ప్రాంతల నుంచి వచ్చిన సెడ్మకివంశీయులు వైభవంగా ఉత్సవాన్ని నిర్వహిం చారు.

## వినియోగదారులు కులధ్రువీకరణ పత్రం సమర్పించాలి

సిర్పూర్(టి), జనవరి 31: ఎస్సీఎస్టీ విద్యుత్ వినియోగదారులు కుల ధ్రువీకరణ పత్రం, బిల్లు చెల్లించే రశీదు సమర్పించాలని విద్యుత్‌శాఖ ఏఈ ఈశ్వర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బిల్లుల వసూళ్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మండలం లో మొత్తం రూ.1.75కోట్ల బకాయిలు ఉన్నాయని, ఇందులో ఎక్కువగా ప్రభుత్వకార్యాలయాలు,రూ.20 వేలపైగా బకాయి ఉన్న వారే ఉన్నారన్నారు.

## నేటి నుంచి అఖండ హరినామ సప్తాహం

సిర్పూర్(యు), జనవరి 31: మండలంలోని మహగాంలో ఫిబ్రవరి 1నుంచి ఫిబ్రవరి 8వరకు అఖండ హరినామ సప్తామం నిర్వహిస్తామని శ్రీ గురుదేవ్ సేవాశ్రమ్ పీఠాధిపతి కైలాస్ మహరాజ్ తెలిపారు. సంత్ శ్రీసురోజీ బాబా 39వ పుణ్యతిథిని పురష్కరించుకొని అఖండ హరినామ సప్తాహం నిర్వహిస్తున్నామన్నారు. భక్తులకు ఉచితభోజన సౌకర్యం ఉంటుందన్నారు.

## రవీంద్రనగర్‌లో ముగిసిన క్రికెట్ టోర్న మెంట్

చింతలమానేపల్లి, జనవరి 31: మండలంలోని రవీంద్రనగర్-1 గ్రామంలో కొన్ని రోజులుగా పాల్వాయి పురుషోత్తమరావు స్మారకార్థం నేతాజీ క్రికెట్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు బుధవారంతో ముగిశాయి. విన్నర్‌గా రవీంద్రనగర్-1 గ్రామానికి చెందిన సూరజ్‌టీం, రన్నర్‌గా కార్తీక్‌టీం నిలిచాయి. విన్నర్‌గా గెలిచిన టీంకురూ.50వేలు,రన్నర్‌గా గెలిచినటీంకు రూ.30వేలతోపాటుజ్ఞాపికలకు అందజేశారు.

IN THE COURT OF THE ADDL. AGENT TO GOVERNMENT AND PROJECT OFFICER ITDA: ADILABAD HQRS: UTNOOR
O.S. No. A4/C.P.C./740/of 2023
Between:-
Takre Radha Bai S/o Takre Nanaji, aged 50 Years; Occupation agriculture,R/o Village Kanargaon, Mandal Wankodi ; District; Asifabad (T.S.)
...Blaintiff
AND
The Tahsiladar, Wankidi (Mandal)
Dist; Kumrambheem Asifabad
....... Defendant
To:
TO whomsoever it may be concerned.
Whereas the above-named plaintiff has made an application to this court,for Declaration of Title of suit schedule property of land bearing 338/A Extent Acr 2.05 situated at Kanneragaon (V), Wankidi (Mandal), Dist : Kumrambheem Asifabad, whosoever having any objection for the same are hereby directed to appear in this court in person or through Advocate duly instructed on the 3rd day of February, 2024 at 10.30AM to file objection if any before this Hon'ble court, failing
which the application will be heard and determined order.
Given under my hand and the seal of the on this 30th day of January,2024
//By order of the Hon'ble Court//
Counsels for the Plaintiff
CHINTHALA GIRI, ADVOCATE,
UTNOOR Cell: 9490706832

## ఓబీసీ సాధన సభను విజయవంతం చేయండి

చింతలమానేపల్లి, జనవరి 31: హైదరాబాద్‌లో ఈనెల3న నిర్వహించే ఓబీసీ సాధనసభను విజయవంతం చేయాలని ఆరె సంక్షేమసంఘం మండలాధ్యక్షుడు శ్రీనివాస్ కోరారు. ఆరె కులానికి ఓబీసీసర్టిఫికెట్ లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

## ఎంపీటీసీ నిరసన

కౌటాల, జనవరి 31: మండలంలోని కన్నెపల్లి గ్రామపంచాయతీలోని ఎడ్లగూడలో ట్రైబల్‌వెల్ఫేర్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ ద్వారా మంజూరైన బీటీరోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికితనను ఆహ్వానించలేదని ఎంపీటీసీ మోతీరాం మండలకేంద్రంలోని రోడ్డుపై బైఠాయించి నిరసనతెలిపారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రజల కోసమే ఈవీఎం అవగాహన కేంద్రం

● కలెక్టర్ హేమంత్ సహదేవరావు



ఓటింగ్ అవగాహన తీరును పరిశీలిస్తున్న కలెక్టర్ హేమంత్ బోర్కడే

ఆసిఫాబాద్, జనవరి 31: ప్రజలకు అవగాహన కోసమే కలెక్టరేట్‌లో ఈవీఎం ఓటరు అవగాహన కేంద్రాన్ని ప్రారంభించామని కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదవరావు అన్నారు. కలెక్టరేట్‌లోగల జీ13లో ఏర్పాటుచేసిన ఈవీఎం ఓటరు అవగాహన కేంద్రాన్ని అదనపుకలెక్టర్ దాసరి వేణుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటువేసే విధానాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటువేసే విధానాన్ని తెలుసుకోవచ్చని తెలిపారు. అనంతరం ఓటరు అవగాహన కేంద్రంలో ఈవీఎం ద్వారా ఓటువేసే విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది జితేందర్, మధు, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

**చిరువ్యాపారులకు ఆర్థిక తోడ్పాటు అందించే చర్యలు**

జిల్లాకేంద్రంలోని పిల్లల ఉద్యానవనానికి వచ్చే సందర్శకులకు తినుబండారాలు, అల్పాహారం విక్రయించేందుకు చిరువ్యాపారులకు ఆర్థిక తోడ్పాటు అందించే దిశగా అవకాశం కల్పిస్తామని కలెక్టర్ బొర్కడే హేమంత్ అన్నారు. ఈ నెల4నుంచి ప్రతి ఆదివారం సాయంత్రం 4నుంచిరాత్రి 9గంటల వరకు జిల్లా కేంద్రంలోని పిల్లల ఉద్యానవనంలో చిరు వ్యాపారులు సందర్శకులకు వివిధ రకాల ఆహారపదార్థాలు విక్రయించి ఆర్థికంగా ఎదిగేందుకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వినియోగదారుల సంఖ్య పెరిగి నాణ్యమైన ఆహారం అందించినట్లయితే ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులతో సంప్రదించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇతర వివరాలకు 9490873390ను సంప్రదించాలన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ఆసిఫాబాద్, జనవరి 31: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల2న ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో నిర్వహించేసభకు జిల్లా నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క అన్నారు. బుధవారం రాత్రి పట్టణం లోని రోజ్‌గార్డెన్ ఫంక్షన్‌హాలులో నిర్వహించిన నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆమెపాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొద టిసారి ఇంద్రవెల్లి వేదికగా అమరులకు నివాళులర్పించి అభివృద్ధిని ఒక ఉద్యమంలాగ తీసుకెళ్లేందుకు వస్తున్నారన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. ఉమ్మడిరాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ చేపట్టిన అభివృద్ధిపనులే నేటికీ గ్రామాల్లో దర్శన మిస్తున్నాయన్నారు. ఆరుగ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని పేర్కొన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కేంద్రంలోరాహుల్‌గాంధీ నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్య కర్తలు సమన్వయంతో ముందుకువెళ్లి పార్టీని గెలిపించాలని సూచించారు. సీఎం ఇంద్రవెల్లి సభకు ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల నుంచివేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం వివిధ సంఘాల నాయకులు మంత్రికి పలు సమస్యలపై వినతిపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీసీసీఅధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్, ఖానాపూర్ మాజీఎమ్మెల్యే రేఖానాయక్, ఆసిఫాబాద్,సిర్పూర్ నియోజకవర్గ నాయకులు శ్యాంనాయక్, రావి శ్రీనివాస్, కాంగ్రెస్‌పార్టీ నాయకులుగణేష్‌రాథోడ్, అశోక్‌తదితరులు పాల్గొన్నారు.




## సంస్థ ఎదుర్కొనే సవాళ్లను అధిగమించాలి: జీఎం



మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశంలో పాల్గొన్న జీఎం తదితరులు

శ్రీరాంపూర్, జనవరి 31: సంస్థ ఎదుర్కొనే సవాళ్లను అధిగమించాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం బి సంజీవరెడ్డి అన్నారు. జీఎం కార్యాలయంలో బుధవారం మల్టీ డిపార్టుమెంటల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంస్థ అభివృద్ధికి, ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలగురించి అన్నిగనులు, విభాగాల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అంకితభావం, సమష్టికృషితో పని చేస్తూ ఉత్పత్తి, ఉత్పాదకతలు, నాణ్య తతో సంస్థను ముందుకు తీసుకుపోవాలని ఆయన అన్నారు. అనంతరం మల్టిడిపార్ట్ మెంటల్‌సమావేశాలకు కన్వీనగర్‌గా ఏరియా ఎస్‌వోటు జీఎం, సభ్యులుగా ఏరియా ఇంజనీర్, ఏజీఎం(ఫైనాన్స్), డీజీఎం (పర్సనల్), డీజీఎం(ఐఈడీ) ఉంటారని తెలిపారు. అన్ని గనులపై ఫిబ్రవరి 5నుంచి 11వతేదీ వరకు సమావేశాలు నిర్వహిస్తామని ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం కె. రఘుకుమార్, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు, విభాగాల మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉత్పత్తిలో రికార్డులు సృష్టిస్తున్న కేకే5 గని

మందమర్రి టౌన్, జనవరి 31: మందమర్రి ఏరియాలోని కేకే5గని ఉత్పత్తి, ఉత్పాదకతలో రికార్డు పరంపర కొనసాగిస్తోంది. గనికిఆర్థికసంవత్సరం 2లక్షలటన్నులు నిర్దేశించగా ఇప్పటివరకు 1.70లక్షకు పైగా ఉత్పత్తిని సాధించింది. జనవరిలో 108శాతం ఉత్పత్తి సాధించి సరికొత్త రికార్డును నెలకొల్పింది. అంతే కాకుండా అటు రక్షణతో సైతం ఈ గని ముందుంది.

## రిటైర్డ్ కార్మికులకు ఘన సన్మానం

శ్రీరాంపూర్, జనవరి 31: శ్రీరాంపూర్‌లోని ఆర్కే5గనిలో పనిచేస్తూ బుధవారం రిటైర్ అయిన సపోర్ట్‌మెన్ కార్మికుడు బెల్లంకొండ రాయమల్లును సింగరేణి ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ అసోసియేషన్(140/2018) ఆధ్వర్యంలో గనిపై సన్మానించారు.ఆర్కే న్యూటెక్ గనిలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులను మేనేజర్ స్వామిరాజు బుధవారం సన్మానించారు. ఉద్యోగులు సంస్థకు చేసిన సేవలు ఎంతో విలువైనవన్నారు. తదుపరి జీవితాన్ని సంతోషంగా గడపాలని సూచించారు. కార్యక్రమంలో డేగల ప్రవీణ్‌కుమార్, పిట్‌కార్యదర్శి పృథ్వీ, రాధాకృష్ణ, నర్సింగరావు, వాసు, మురళి, మధునయ్య, కిష్టయ్య, బి.వి.రావు, రాజబాబు పాల్గొన్నారు.

**కాసిపేట:** కాసిపేట గనిపై బుధవారం పదవీ విరమణ పొందిన కోల్ కట్టర్ కార్మికుడు ఇనిగాల సుందరం దంపతులను గని అధికారులు, కార్మికనాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గని మేనేజర్ అల్లావుద్దీన్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచీ కార్యదర్శి దాగం మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ఉత్పత్తితోనే అభివృద్ధి: జీఎం



మాట్లాడుతున్న జీఎం మనోహర్

మందమర్రిటౌన్, జనవరి 31: సంస్థ ప్రగతి మరింత ముందుకు సాగాలంటే అదనపు ఉత్పత్తితోనే సాధ్యమని మందమర్రి జీఎం మనోహర్ అన్నారు. బుధవారం జీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2023-24ఆర్థిక సంవత్సరం ఏరియాకు 46.10లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని నిర్ధేశించడం జరిగిందన్నారు. జనవరివరకు 37.54లక్షల ఉత్పత్తి సాధించాల్సి ఉండగా 33.21లక్షల టన్నుల ఉత్పత్తి సాధించి 88శాతంలో నిలిపామన్నారు. ఇంకా ఉత్పత్తి లక్ష్యానికి రెండునెలల సమయంమాత్రమే ఉందని, దీన్నిదృష్టిలో పెట్టుకుని గనులు, ఓసీపీలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూనే అదనపు ఉత్పత్తికి కృషిచేయాలన్నారు. ఏరియాలోని కేకే5 గని 108శాతం సాధించగా ఆర్కేఓసీపీలో 154శాతం టాపర్‌గా నిలిచిందన్నారు. కేకే5 గని, ఆర్కే ఓసీపీ అధికారులను, ఉద్యోగులను జీఎం అభినందించారు. సమావేశంలో ఏజీఎం ఈఅండ్ఎం నాగరాజు, డీవైజీఎం ఎఫ్అండ్ఏ ఆర్‌వీకే ప్రసాద్, డీజీఎం సివిల్ శ్రీనివాసులు, డీజీఎం ఐఈడీ రాజన్న, డీవైపీఎం మైత్రేయబంధు పాల్గొన్నారు.

**రక్షణే ప్రథమం: జీఎం మనోహర్**

గనులు, డిపార్టుమెంట్లలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులు తప్పనిసరిగా రక్షణ ప్రథమమనే విషయాన్ని విస్మరించకుండా విధులు నిర్వహించాలని మందమర్రి ఏరియా జీఎం మనోహర్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం కేహెచ్ఎన్ గుప్తా తెలిపారు. బుధవారం జీఎం కార్యాలయంలో నిర్వహించిన మల్టీ డిపార్టుమెంట్లు, సేఫ్టీ రివ్యూ మీటింగ్‌పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్ వారు గనులకు సంబంధించిన రక్షణ చర్యలపై రివ్యూ చేయాలన్నారు. చిన్నచిన్న పొరపాట్లవల్ల ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. కొద్ది రోజులుగా రక్షణ విషయంలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి పూర్తిగా రక్షణ సూత్రాలు పాటించాలని వివరించామని తెలిపారు. పని స్థలాల్లో సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించుకోవాలన్నారు. సమావేశంలో సేఫ్టీ ఆఫీసర్ రవిందర్, అన్ని గనుల రక్షణాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా కాంపెల్లి సమ్మయ్య

మందమర్రి టౌన్, జనవరి 31: ఐఎన్టీయూసీ యూనియన్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా మందమర్రికి చెందిన ఆ యూనియన్ కేంద్రకమిటీ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ కాంపెల్లి సమ్మయ్య నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనను నియమిస్తూ బుధవారం సెక్రెటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనతోపాటు సభ్యులుగా కలవేని శ్యాం, పేరం శ్రీనివాస్, ఎండీ అక్రం, వడ్డెపల్లి దానును నియమించారు. ఈ సందర్భంగా కాంపెల్లి సమ్మయ్య పదవి కట్టబెట్టిన జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి, సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే యూనియన్ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించి కమిటీ ముఖ్యఉద్దేశాలను తెలియజేస్తానని ఆయన పేర్కొన్నారు.

## పదవీ విరమణ పొందిన అధికారికి ఘన సన్మానం

జైపూర్, జనవరి 31: ఎస్టీపీపీలో సూపరింటెండెంట్ ఆఫ్ మైన్స్‌గా విధులు నిర్వహించి బుధవారం పదవీవిరమణ పొందిన సురేంద్రప్రసాద్‌సింగ్‌ను ఎస్టీపీపీలో ఈడీ బసివిరెడ్డి, అధికారులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందేశారు. ఈ సందర్భంగా ఈడీ మాట్లాడుతూ సింగరేణిలో వివిధ హోదాల్లో పనిచేసి అందరి మన్ననలు పొంది సింగరేణి సంస్థకు సేవలందించి పదవీవిరమణ పొందడం గొప్ప విషయమన్నారు. పదవీ విరమణ అనంతరం సురేంద్రప్రసాద్‌సింగ్ శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సాగాలని పేర్కొన్నారు. అనంతరం సురేంద్ర ప్రసాద్‌సింగ్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఇది ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్టీపీపీ అధికారులు జేఎన్ సింగ్, ప్రసాద్, శ్రీనివాసులు, రమణ, రాయమల్లు, సీఎంవోఏఐ ఏరియా అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్, రామశాస్త్రి, ఎస్‌వోటూ ఈడీ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.